# పాండిత్యపరీక్ష

పూర్వకాలపు రాజులు సారస్వత ప్రియులు, కళాప్రియులు, పండితులు కూడ. కాన వారి ఆస్థానములో వివిధ రకముల ప్రజ్ఞా విశేషములుగల పండితులుండెడివారు. ఆకాలపు రాజులు సారస్వత సభలు జరిపించి సమస్యలను వేసి వాటిని పూరించిన కవి పండితులకు కనకాభిషేకములు సన్మానములు జరిపెడివారు. శ్రీకృష్ణదేవరాయుల ఆస్థానములో అట్టి కవులు ఉండెడివారు. పూర్వకాలమున సంస్కృత భాష ఎక్కువ వాడుకలో నుండెడిది.

ఆంధ్రదేశమును పూర్వము చంద్రవర్మ అను ఒకరాజు పరిపాలించుచుండెడివాడు. ఆయన పూర్వులు మేధావంతులు సామ దాన భేదోపాయముల నెరిగినవారు. కాని కాలము గడచిన కొద్ది వారిసంతతి వారి మేధాశక్తి కూడ క్షీణింప సాగినది. వెనుకటి రాజులు పండితులకు అగ్రహారాలు, భూములు, మాన్యములు వారివారి కవితాశక్తిని మెచ్చి పారితోషికముగా నిచ్చెడివారు. ఆవిధముగనే చంద్రవర్మ పూర్వులుకూడ అగ్రహారములు పారితోషికముగా నొసంగిరి. చంద్రవర్మ వంశీయులచే భూదానము తీసికొన్న వారి వంశజుడు అప్పన్నశాస్త్రి. ఆయన చంద్రవర్మ పాలించు పట్టణమునకు దగ్గరగానున్న పల్లెలో నివసించుచుండెడివాడు. అప్పన్న పిత్రార్జితమైన భూమిని కష్టపడి సాగుచేసి వచ్చిన ఫలసాయముతో జీవయాత్ర సాగించుచుండెను. అప్పన్నకు కవిత్వము రాదు. పండితుడు కాడు. సంస్కృతమునకు ఆయనకు సగమెరిక. కొద్దిగా లోక వ్యవహారము తెలిసిన లౌకికుడు. వ్యవసాయమే అతని జీవనాధారము. అతనికి భార్య ముగ్గురుబిడ్డలు, కలరు. చంద్రవర్మయు అంత ధీశాలి కాడు. కాని రాజ్యభారమును మెలకువతో మోయుచుండెడివాడు.

వేముగంటి నరసింహారావు

అప్పన్నయు వాని పొత్తు ననుభవించు చున్నందుకు రాజున కనుగుణముగా ప్రవర్తించుచుండెడివాడు.


పూర్వ కాలమున కవులు సంస్థానములు తిరిగి ఆయాసంస్థాన కవుల నోడించి లోకకీర్తి గడించి రాజుల మన్ననలను పొందెడివారు. సామాన్యముగ కవులు రాజాదరణమున్న గాని రాణించరు. అందులో కవులు బీదకుటుంబీకులై యుండుట సహజము. ఇంకొక యూరిలో రామశాస్త్రి అను నొక గొప్ప సంస్కృత పండితు డుండెడివాడు. ఆయనయు బీదకుటుంబీకుడే. రామశాస్త్రి రాజువద్దకు పోయి తనసంగతి చెప్పికొని జీవనాధారము కల్పించు కొందమని తలంచి ఒక రోజున రాజుగారి వద్దకు పయనమయ్యెను. రాజ సభకుచేరి తన సంగతి రాజునకు విన్నవించుకొనెను. రాజు వెంటనే సేవకుని పిలిచి "అప్పన్న గారింటికిపోయి ఆతనితో తర్కించుటకు రామశాస్త్రి అను పండితుడు వచ్చియున్నాడు. వెంటనే రావలసినది" అని వానిచే కబురంపెను. రాజభటుడు అప్పన్న గారింటికిపోయి "అప్పన్న గారూ! తమతో వాదించుటకు పొరుగూరి పండితుడు వచ్చియున్నారు. త్వరగా రాజాస్థానమునకు బయల్దేరుడు. ఇది మా రాజుగారి యాజ్ఞ" అని నుడివెను. అప్పన్న గుండెలలో గాలము పడెను. అప్పన్న అప్పుడే స్నానము చేసి వంటినిండా రోజూకన్న ఎక్కువగ విభూతి రేఖలు ధరించినాడు. అప్పన్న భార్యతో "నాతో వాదించడానికి, పండితుడు వచ్చినాడట. పండితుడట! పండితుడు. ఉన్నభూమి కూడ పోవునేమో! నాకా ఏమియు రాదు."

భార్య:- విధిని దాట నెవరితరము? అయినను జాగ్రత్తగ మెలగుడు.

కొడుకు:- నేనుగూడా నీతోవస్తా నాన్నా! రాజగారిని చూడాలి!

అప్పన్న:- పెళ్ళికిపోతూ పిల్లిని చంకబెట్టుకు పోయినట్లు నీవుగూడా ఎందుకు? వంట త్వరగా కానియ్యవే.

భార్య:- అయిందండి భోంచేసి వెళ్లండి.



వెంటనే అప్పన్నశాస్త్రి భోజనమును ముగించుకొనెను. ఇక ఆలోచించిన లాభము లేదని తలంచి [పోక తప్పదని తలచి] అటకమీద పెట్టిఉంచిన పాత పుస్తకములను తీసి బూజుదులిపి దస్త్రమును కట్టి పింజబోసి గోచిపెట్టి ధోవతికట్టి ఒకపాత శాలువ కప్పుకుని పాత దస్త్రమును చంకలో పెట్టి భార్యతో చెప్పి బయలుదేర బోతుండగా ఇంటిచూరులో జింకచర్మము ఒక ఎద్దుకొమ్ము కనపడెను. వెంటనే ఆ బ్రాహ్మణుడు ఎందుకైనా మంచిదని జింకచర్మమును భుజాన తగిలించుకొని కొమ్మును ఒక చేత బట్టుకొని రాజాస్థానమునకు బయలుదేరెను. రాజసభ కిటకిటలాడుచుండెను. ఒక వేదికపై చాపలు పరువబడినవి. రాజుగారు సభలో ప్రవేశించగానే జనమంతయు నిశ్శబ్దముగ నిలబడి రాజు సింహాసనారూఢుడయిన వెనుక తమస్థానముల నలంకరించిరి. మంత్రి సేనాధిపతి కోశాధ్యక్షుడు మొదలగు రాజోద్యోగులు యథోచిత స్థానముల నలంకరించిరి. అప్పన్న ఇంకను ఆస్థానమునకు రాలేదు. సభలో గుసగుసలు బయలుదేరజొచ్చెను. ఇంతలో అప్పన్న రాజసభాభవనమును ప్రవేశించెను. చంద్రవర్మ స్వయముగ స్వాగతమిచ్చి అప్పన్నను వేదికమీద కూర్చుండ నియమించి సింహాసనమలంకరించెను.

సభలోని వారందరు వాదనను వినుటకు కుతూహలురగుచుండిరి. తమ ఆస్థానపండితుడు గెలుచునో? గెలవడో? యని ఆలోచించుచుండిరి. ఇంతలో వాదన ప్రారంభింపబడెను. రామశాస్త్రి అప్పన్నశాస్త్రి ఒకరి కొకరు ఎదురుగా ఆసీనులైరి. సభలోనివారు వారిరువురపై దృష్టిని కేంద్రీకరించిరి. రామశాస్త్రి "కిం" అనెను. అనగా దేనినిగురించి తర్కించుదము అని ప్రశ్న. అప్పన్నకు ఏమి జవాబు చెప్పవలెనో అర్థము కాలేదు. కొంచెము సేపు తటపటాయించి ఏదో గుర్తుకు వచ్చినటుల తల పంకించి మందహాసము చేసెను. సభాసదులు మరింత ఆత్రుత గల

# ఎర్రపెన్ను

పమిడిముక్కల లక్ష్మణరావు

మా ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలయి పోయాయి. నేను ఫలితాల కోసం జయాపజయాల టగ్ ఆఫ్ వార్ మధ్య ఆత్రుతతో ఎదురు చూస్తున్నాను. ప్యాసయితే ఎంత బాగుంటుంది! చక్కగా కాలేజీలో చదవ్వచ్చు. స్కూలులో లాగ ప్రొద్దున మూడు గంటలు, సాయంత్రము రెండు గంటలు చెదలు పట్టేదాకా కూర్చోకుండా చక్కగా మధ్య మధ్య లీజరువుంటుందిట. అటెండెన్సు వేసి కాని మన యిష్టము వచ్చినప్పుడు వెళ్ళిపోవచ్చుట. ఎవరన్నా లెక్చరరు రాకపోతే ఆగంట, స్కూలులో లాగ ఎక్స్ట్రా వర్క్ తిసుకోకుండా వదిలి పెట్టేస్తారుట. స్కూలులో వలె బెంచెక్కించటం, పేము బెత్తంతో కొట్టటం (నేనెప్పుడూ ఇలాంటి "గౌరవం" పొందలేదు లెండి) ఏమీ వుండవట. ఒక్కొక్కప్పుడు కుర్రాడే ఎదురు తిరిగి మాష్టర్ని కొడతాడట (అయితే వాడు కొన్నిసంవత్సరాలు చదువుకి తర్పణం వదిలే షరతు మీదనే లెండి!)...ఇంకా ఎన్నో.

మా రిజల్ట్సు ఒకరోజు ముందరగా మేము చదువుకున్న స్కూలుకి వస్తాయిగదూ, అందుకని ఇంకో నాలుగయిదు రోజులలో రిజల్ట్సు పేపర్లో పడతాయనగా నేను రోజూ మాస్కూలుకి వెళ్ళి తిరిగి వస్తున్నాను.

ఒకరోజు నేను, మా మావయ్య (నాకన్నా చిన్నవాడే లెండి) మాస్కూలికి వెళ్లాము. పెన్నంటే మంచిదని సమయానికి నాపెన్ను దొరకక పోతే మానాన్నగారి ఎఱ్ఱ పెన్ను తీసికొని వెళ్లాను, మానాన్నగారికి తెలియకుండా. మొదట పార్కరుపెన్ను తీసికెళ్దామనుకొన్నాను. కాని ఆపెన్నే బాగుందని దాన్నే తీసికొని వెళ్ళాను. అదీ ఒకందుకు మంచిదే అయింది!

మా హిందూ హైస్కూలికి వెళ్ళాలంటే మా[illegible]నుండి కాలేజీలో నుండి వెళ్ళాలి. ఎందుకంటే అవి రెండూ [illegible]

## పాండిత్య పరీక్ష

వారై అప్పన్నశాస్త్రి నోటినుండి ఏమిమాటవచ్చునో యని చెవులు రిక్కించుకొని వినుచుండిరి. వెంటనే అప్పన్న "కిం" "లేదు" "కం" లేదు మాబాల్లెద్దు-కొమ్ము నీకొమ్ములో ధమ్" అని కూర్చొని యున్న రామశాస్త్రిని క్రింద పడవైచి వక్షస్థలముమీద కొమ్మును గ్రుచ్చి నటుల హంగామా చేయుడం మొదలెట్టెను. సభాసదులు వివాదమంటే ఏమిటో తెలియక పోవుటచే మాపండితుడే గెలిచాడని చప్పట్లు చరిచారు. రాజుగూడ "శెహబాస్ అప్పన్నా!" అని ధైర్యపరిచెను.

తరువాత రాజు సభను నిశ్శబ్దపరిచెను. క్రిందనున్న రామశాస్త్రి "బ్రతికుంటే బలుసాకు తినొచ్చు. నిజంగా వీడు దంపేటట్లు ఉన్నాడు" అని తలంచి మీపండితుడే గెలిచాడు అని అరిచెను. అప్పన్న విజయగర్వంతో లేచి రాజుగారొసంగిన పారితోషికములను గొని రాజువొద్ద సెలవు[గైకొ]ని సంతోషాశ్చర్య సంభ్రమమానసుడై త్వరత్వరగా రాజసభనుండి బయటికి వచ్చెను. రామశాస్త్రిని ఆవిధంగా అల్లరి చేశాడే గాని అప్పన్న "ఆ పెద్దబ్రాహ్మణ్ణి కష్టపెట్టానే" అని విచారంతో, ఇంటికి పోతున్న రామశాస్త్రి వద్దకు పోయెను. "రామశాస్త్రిగారూ! మీరు నన్ను క్షమింపవలయును. నాకు సంస్కృతము రాదు. నేనీవిధముగా చేయక పోయినట్లయిన నాజీవనోపాధి కాస్తా పోయి యుండెడిది. కాన దానిని మనసునందుంచుకొనవద్దని నాప్రార్థన. మీరు రాజుగారివద్దకుపోకుండ నేనుగానావద్దకే వచ్చినట్లయిన నేను మిమ్ముల గురించి ప్రభువుకు విన్నవించి ఏదైనా ఇప్పించెడివాడిని. గడచిన దానికి చింతించినను ఫలములేదు. కాన దయయుంచి ఈపారితోషికములను గొనిపోవుడు" అని అప్పన్న తనకు రాజొసంగిన పారితోషికములో సగము రామశాస్త్రికి కానుకగా సమర్పించుకొనెను. ఆ ఆపదను తప్పించుకొని అప్పన్న శాస్త్రి హాయిగా కాలము గడుపుచుండెను.